నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
మంగళవారం | 24 జూన్ 2025
పేజీలు 8





- కాలం చెల్లిన బస్సులతో సేవలందిస్తున్న ఆర్టీసీ?
- హైదరాబాద్, బెంగళూరు,తిరుపతికి పాత బస్సులతో సేవలు
- పాత బస్సులకు మొగ్గు చూపని ప్రయాణికులు..
- దీనిని ఆసరాగా చేసుకుంటున్న ప్రైవేటు ట్రావెల్స్ యజమానులు




## ఆర్టీసీ ఆదాయానికి
# ప్రైవేట్ ట్రావెల్స్ గండి



**కాలం చెల్లిన బస్సులతో రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు ఆర్టీసీ వారు సేవలందిస్తుండడంతో ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణాలు కొనసాగించడానికి మక్కువ చూపడం లేదు. దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు కొత్తకొత్త బస్సులను ఏర్పాటు చేసి వాటిలో ప్రయాణికులకు కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రజల దృష్టి మళ్లించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు.దీంతో ప్రయాణాలు చేయదలచిన ప్రయాణికులు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులలో ప్రయాణాలు చేయడానికి ఇష్టపడుతున్నారు.దీని వల్ల ఆర్టీసీ వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది.**

**ఆత్మకూరు,పాములపాడు మేజర్ న్యూస్ :** ఆత్మకూరుడిపోనుండి నిత్యంఉమ్మడి రాష్ట్రం లోని పలు ప్రాంతాలకు లక్షల్లో ప్రయాణాలు జరుగు తుంటాయి. డిపో పరిధిలో మొత్తంగా67బస్సులుఉండగాకొత్త బస్సులు నాలుగు సూపర్ లగ్జరీ మూడు ఎక్స్ ప్రెస్ బస్సులు మాత్రమే కొత్తవి ప్రయాణికులకు కాలం చెల్లిన బస్సులతో ఆర్టీసీ సేవలందిస్తోంది.వీటి పరిధిలో గతంలో ఆర్టీసీ అధికారులు సర్వీసులు 8 నుండి12 లక్షల, కిలో మీటర్లు తిరిగిన బస్సులను కాలం చెల్లినవాటిగా పరిగణించేవారు. కానీ ఆర్టీసీ కార్పొరేషన్‌ను ప్రభుత్వంలోకి విలీనం అయిన నేపథ్యంలో నేడు సుమారు 17 లక్షల కిలోమీటర్లు దాటినా అవే బస్సులను తిప్పుతూ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. డిపోలకు ఆర్టీసీ యాజమాన్యం కొత్తబస్సులు మంజూరు చేయడం లేదు. హయర్ బస్సులను నడిపించడం తప్ప.. కొత్త బస్సుల జోలికి పోవడం లేదని సమాచారం. వాస్తవానికి సూపర్ లగ్జరీ బస్సులు ఎనిమిది లక్షల కిలోమీటర్లు తిరిగిన ఆర్టీసీ బస్సు జోనల్ లెవల్ వర్క్‌షాప్‌కు వెళ్లి సీవో (కంప్లీట్ ఓవరాల్) చేసుకురావాల్సి ఉన్నా ఆ పరిస్థితులు కూడా తగ్గుముఖం పట్టాయి.డిపోల పరిధిలో గ్యారేజ్ సిబ్బంది ఇంజన్లు

మిగతా 2లో

## శ్రీశైలం జలాశయానికి
# కొనసాగుతున్న వరద
-పెరుగుతున్న డ్యామ్ నీటిమట్టం


శ్రీశైలం జలాశయంలో నీటి మట్టం దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది.గతంలో ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది మే నెలలోనే జలాశయానికి వరద ప్రారంభమైంది.గత కొద్దిరోజులుగా శ్రీశైల జలాశయానికి జూరాల నుంచి వరదనీటి ప్రవాహం కొనసాగుతుంది.దీంతో డ్యామ్ నీటిమట్టం క్రమంగా పెరుగుతుంది.జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు..నీటి నిల్వ సామర్థ్యం 215.807 టిఎంసిలు. కాగా సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి డ్యామ్ నీటిమట్టం 857 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 97.1760 టీఎంసీలుగా నమోదైంది. రెండు జల విద్యుత్ కేంద్రాల్లో ఎటువంటి విద్యుత్ ఉత్పత్తి చేపట్టలేదు. అలాగే రిజర్వాయర్ బ్యాక్ సైడ్ నుండి ఎటువంటి నీటి విడుదల చేయలేదు.

# బి.సి హాస్టల్‌కు దిక్కెవ్వరు.?

- మూడు వందల మంది విద్యార్థుల భవిష్యత్తు గాలికేనా..?
- హాస్టల్ ప్రారంభమై 12రోజులైనా వార్డెన్, సిబ్బంది లేరు..
- ఉన్నది కాంట్రాక్టు సిబ్బంది నైట్ వాచ్ మెన్ ఒక్కడే.
- ప్రస్తుత ఇంఛార్జీ వార్డెన్ రెగ్యూలర్‌గా కర్నూల్‌కు బదిలీ..
- ఎఫ్‌ఏసిగా లద్దగిరి,సి.బెళగల్‌కు బాధ్యతలు
- 325మంది విద్యార్థులకు భద్రత కరువు..
- హాస్టల్‌కు రెగ్యూలర్ వార్డెన్‌ను కేటాయించాలని విద్యార్థుల తల్లిదండ్రుల డిమాండ్



సి.బెళగల్‌లోని బిసి వసతి గృహం దృశ్యం

## సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి,కలెక్టర్

**కర్నూలు,మేజర్‌న్యూస్ః** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న తరుణంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్, కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు.


కార్యక్రమంలో మంత్రి,కలెక్టర్ పాల్గొన్న దృశ్యం

## కూటమి ప్రభుత్వ నయవంచన పై
# యువతపోరు
- భారీ ఎత్తున పాల్గొని నిరసనగళం విప్పిన నిరుద్యోగులు,విద్యార్థులు


నిరసన కార్యక్రమంలో పాల్గొన్న యువత

## అన్నీ వర్గాల ప్రజలు
# మోసపోయారు
- వైసీపీ యువజన విభాగపు అధ్యక్షుడు శివారెడ్డి



కలెక్టరేట్ వద్ద నిరసన చేస్తున్న వైకాపా నాయకులు

# బి.సి హాస్టల్‌కు దిక్కెవ్వరు.?



అడ్మిషన్స్ తీసుంటున్న కాంట్రాక్టు సిబ్బంది మహబూబ్‌బాష

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండల కేంద్రంలో ఉన్న బిసి హాస్టల్ పరిస్థితి దారుణంగా వుంది. ఇక్కడ 6నుండి పదవ తరగతి విద్యార్థులకు వసతి ఏర్పాటు కల్పిస్తున్నారు. ఇక్కడ ప్రస్తుతం 325మంది విద్యార్థులు ఉన్నప్పటికీ రెగ్యులర్ వార్డెన్ లేక పోవడం చాలా బాధాకరం. ప్రస్తుతం వున్న ఇంచార్జి వార్డెన్ రమేష్ కోడుమూరు రెగ్యులర్ గా వుండి లద్దగిరిలో రెండు, సి. బెళగల్ బి.సిహాస్టల్‌కు ఎఫ్ఏసిగా విధులు నిర్వహించేవాడు. సాధారణ బదిలీలో భాగంగా ఇంచార్జి వార్డెన్ రమేష్ కోడుమూరు నుండి కర్నూల్ కు బదిలీ కాగా అప్పటి నుండి సి. బెళగల్ బిసిహాస్టల్ లో వార్డెన్ లేక సిబ్బంది లేక హాస్టల్ పరిస్థితి అధ్వానంగా తయారైంది. హాస్టల్ ప్రారభించి 12రోజులు గడచిన అడ్మిషన్స్ చేసుకునే నాధుడు లేక వున్న ఒక్క కాంట్రాక్టు నైట్ వాచ్మెన్ మహబూబ్ బాషతో అడ్మిషన్ తీసుకొనే పరిస్థితి కల్పించారు. ఇలా అయితే హాస్టల్ పరిస్థితి చాలా దారుణంగా తయారవుతుంది. పనేండు రోజుల నుండి సరైన వసతులు భోజనం లేక విద్యార్థుల పరిస్థితి ఘోరంగా వుంది. ఒక్కపక్క ఎస్సి హాస్టల్‌కు రెగ్యులర్ వర్డెన్‌కు కేటాయించి అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారభించారు. బిసి హాస్టల్‌లో మాత్రం ఇటు వార్డెన్ లేక, సిబ్బంది లేక 325మంది విద్యార్థుల బాధ్యతను పట్టించుకొనే నాధుడు లేక హాస్టల్ గుడ్డిపోయింది. ఇప్పటికైనా జిల్లా బిసి వెల్ఫర్ అధికారులు సి. బెళగల్ బిసి హాస్టల్‌కు రెగ్యులర్ వైర్డెన్, సిబ్బందిని నియమించి పిల్లల భద్రతను కాపాడాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కూటమి ప్రభుత్వ నయవంచనపై యువత పోరు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతను నయ వంచన చేసిందని, ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం నంద్యాలలోని వైసీపీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో స్థానిక ఉదయానంద రెసిడెన్సీ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున చేపట్టిన నిరసన ర్యాలీని మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ నిరసనలో కూటమి ప్రభుత్వం నయవంచనపై యువత నిరసన గళం విప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలోని డాక్టర్ వైఎస్ఆర్ సెంటినరీ హాల్ నందు సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో డీఆర్‌డీ రామునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు గడ్డం నాగేశ్వరరెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అద్యక్షుడు సురేష్‌యాదవ్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధురిగౌడ్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం అయిందని, అయినా నాడు యువగళం పాదయాత్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనయుడు మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతకు ప్రతి నెల రూ. 3 వేలు నిరుద్యోగ భృతి, రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల భర్తీపై ఇచ్చిన హామీలను నేటికి అమలు చేయలేదని అన్నారు. యువతను నయవంచన చేసిన కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ విభాగం జోనల్ అధ్యక్షురాలు శ్వేతారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్‌బాష, ఎంపీపీ సిద్ధంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణరెడ్డి, వైసీపీ నాయకులు మధుసూదన్, సుమంత్‌కుమార్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలు మోసపోయారు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు శివారెడ్డి అన్నారు. సోమవారం వైసిపి యువతపోరు ధర్నా కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో వైకాపా కార్యకర్తలు హాజరై కూటమి ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినప్పటికీ నిరుద్యోగులకు ఇవ్వాల్సిన నిరుద్యోగ భృతి నేటి వరకు ఇవ్వలేదన్నారు. అధికారం చేపట్టిన చంద్రబాబునాయుడు సర్కార్ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. త్వరలో కూటమి సర్కార్‌కు బుద్ధి చెప్పేలా రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల పక్షాన నిలబడి అసెంబ్లీని ముట్టడిస్తామన్నారు. అపద్దపు హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కూటమి సర్కార్ ప్రజలకు ఏం సమాధానం చెబుతారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగపు ఉపాధ్యక్షులు ప్రతుల్, రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, ధరణి, నియోజకవర్గ ఇంచార్జులు బాలు, దుర్గాప్రసాద్, నజీర్, వెంకటేష్, అశోక్‌రెడ్డి, అశోక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సీలింగ్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి



వినతీపత్రం అందజేస్తున్న మునెయ్య

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ఎస్సీ సీలింగ్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు మూలింటి చిన్న మునెయ్య, తహశీల్దార్ నారాయణ రెడ్డికి వినతీపత్రం అందజేశారు. పాతపాడు గ్రామంలో ఎస్సీ మిగులు భూములు ఆక్రమించుకొని అన్యాయంగా సాగు చేసుకుంటున్నారని భూములను సాగు చేసుకునేవిధంగా అనుమతి ఇవ్వాలని వినతీపత్రం అందించారు. పట్టణానికి చెందిన కాజా హుసేన్ స్మార్ట్ మీటర్ల వల్ల అధిక బిల్లులు వస్తున్నాయని ఈ నెల 18వేల రూపాయల కరెంటు బిల్లు వచ్చిందని ఫిర్యాదు చేశారు. గతంలో 2,3వేలు బిల్లు వచ్చేదని స్మార్ట్ మీటర్లు బిగించిన తరువాత 18,19వేలు వస్తున్నాయని ఫిర్యాదు చేశారు. తమ భూములు కొలతలు వేయాలని మరో ఫిర్యాదు వచ్చినట్లు తహశీల్దార్ నారాయణ రెడ్డి తెలిపారు.

# ఆర్టీసీ ఆదాయానికి ప్రైవేట్ ట్రావెల్స్ గండి

(మొదటి పేజి తరువాయి)

బాగుచేయడం, గేరుబాక్సులు మార్చుకోవడం, బాడీలో ప్యాచ్‌వర్క్‌లు చేయడం, ఇలా అవసరమున్న యంత్ర పరికరాలు తరచూ మారుస్తూ డొక్కు బస్సులను నడిపిస్తున్నారు. డిపో పరిధిలో బస్సులు వరకు ఆర్టీసీ బస్సులు ఉన్నాయి. వీటిలో చాలా బస్సులు కాలం చెల్లినవి కావడంతో తరచూ పాడైపోతు న్నాయి. మధ్య మధ్యలోఆగుతూ.. ప్రయాణికుల సహనానికి పరీక్ష పెడుతున్నాయి. పాతబస్సులు కావడంతో సకాలంలో గమ్యానికి చేర్చడం లేదు. బస్సుల్లో వైబ్రేషన్ సౌండ్లు ప్రయాణికులకు ఒక్కో సారి విసుగు పుట్టిస్తుంటాయి. ఇప్పటికైనా కొత్త బస్సులు వేయాలని, సకాలంలో తమను గమ్యానికి చేర్చాలని ప్రయాణికులు కోరుతున్నారు. దూర ప్రయాణికుల చూపు ప్రైవేట్ బస్సుల వైపు ఆత్మకూ రు నుండి బెంగళూరు హైదరాబాద్ తిరుపతి నగరాలకు వెళ్లాలంటే పాత సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులో రెండు మూడు మినహా అన్ని పాత బస్సులే ఉండడతో వాటిలో ప్రయాణం చేసి గమ్యానికి చేరుకోగలమా అనే సందేహంతో ప్రయాణికులు ప్రైవేట్ ట్రావెల్స్‌లో ముందుగానే తమ టిక్కెటులను బుక్ చేసుకుంటున్నారు. వాటిలో పూర్తిస్థాయి బుక్ అయిన తర్వాతనే ఆర్టీసీ బస్సులు బుక్ అవడం గమనార్హం. ప్రస్తుతానికి బెంగళూరు శ్రీశైలం వెళ్లాలంటే ఆత్మకూర్ డిపోకు చెందిన 2 సర్వీస్ ఉన్నాయి. వాటిలో ఒకటి పాతది ఉంటే ఇంకొకటి కొత్త బస్సు నడిపిస్తున్నారు. కానీ పాత బస్సు సర్వీస్ ఉన్నప్పుడు ఎప్పుడు సమస్యలే తలెత్తుకున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. శ్రీశైలం,బెంగళూరు వెళ్లి రావాలంటే దాదాపు 1120 కిలోమీటర్లు వెళ్లి రావాలి వాటిలో కాలం చెల్లిన సూపర్ లగ్జరీలను పంపించడం వల్ల గమ్యస్థానాలకు చేరలేకపోతున్నామని అందుకే ప్రైవేట్ ట్రావెల్స్ కర్ణాటక సర్వీసుల వైపు ముగ్గు చూపుతున్నామని కొంతమంది ప్రయాణికులు తెలిపారు. ఆత్మకూరు నుండి ప్రధానంగా వెళ్లే సర్వీస్ వెలుగోడు, హైదరాబాద్ వెళ్లి రావాలంటే 710 కిలో మీటర్ల దాదాపు వెళ్లి రావాలి. ప్రస్తుతం మూడు సర్వీస్ లు కొనసాగుతుండగా వాటిలో కూడా ఒకటి కొత్త బస్సుమాత్రమే ఉందని, వాటితో వెలుగోడు హైదరాబాద్ వెళ్లాలంటే కొత్తగా ప్రైవేట్ ట్రావెల్స్ రెండు సర్వీసులు నడుస్తున్నాయి. ముందుగా ప్రయాణికులు వాటి వైపే ముగ్గు చూపుతున్నారు. ఆ బస్సురిజర్వేషన్ ఫుల్‌అయిన తర్వాత ఆర్టీసీ వైపు చూస్తున్నారు. ఇంకొకటి ఆత్మకూరు నుండి తిరుపతి సుమారు 632 కిలోమీటర్లు ఉండగా సర్వీస్ కూడా పాత బస్సులే ఆర్టీసీ వారు నడుపుతున్నారు. దీంతో ప్రయాణికులు విసుగు చెంది ప్రైవేటు ట్రవెల్స్ వైపు మొగ్గు చూపుతున్నారు.

ఈ విషయంపై ఆత్మకూర్ డిపో మేనేజర్ వినయ్ కుమార్‌తో సూర్య మేజర్‌న్యూస్ ప్రతినిధులు వివరణ కోరగా..ఆయన మాట్లడుతూ ప్రస్తుతానికి కొత్త బస్సులు డిపోకి వచ్చేది ఏమి లేవన్నారు. హైయర్ బస్సులు ఎక్కువగా ప్రాబ్లమ్స్ వస్తున్నాయని డిపో బస్సులు ఎటువంటి ప్రాబ్లం లేకుండా నడుస్తున్నాయని వాస్తవానికి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు స్లీపర్ కోచ్ కం సిట్టింగ్ కావడం వల్ల వాటిపై ఎక్కువగా మొగ్గు చూపడం వాస్తవమేనని వివరించారు.

మరీ దీని పై రోడ్డు,రవాణా శాఖ వారు,ఆర్టీసీ అధికారులు ఎలా స్పందిస్తారో..ప్రయాణికులకు అను కూలంగా ఉండేలా కొత్త బస్సులను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదాయానికి పడుతున్న గండిని ఆపుతా రో..లేక పాత బస్సులను నడుపుతూ ఇలాగే ఆర్టీసీని కొనసాగిస్తారో..వేచి చూడాల్సిందే మరీ..

# శ్రీశైలంలో తుపాకీ,బుల్లెట్ల కలకలం

**వాసవీ సత్రం సమీపంలోని డివైడర్ పై లభ్యం**

**బుల్లెట్లు, వంకాయ బాంబులను స్వాధీనం చేసుకున్న పోలీసులు**





**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల మహాక్షేత్రంలో అనుమానాస్పదంగా బులెట్స్ వెలుగు చూడడం కలకలం రేపింది. సోమవారం ఉదయం వాసవీసత్రం ఎదురుగా ఉన్న రోడ్డు దివైడర్ మధ్యలో బులెట్స్ సంచిని గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు. అక్కడే ఉన్న కూలీ పని చేసే వారు సంచిని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతోవెంటనే బందోబస్తువిధులు నిర్వర్తించే ఏ.ఆర్,బాంబ్ స్క్వాడ్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సంచిలోని వాటిని తనిఖీ చేశారు. అందులో 303కి చెందిన6 బుల్లెట్లు,ఎస్.ఎల్.ఆర్‌కు చెందిన 5 బుల్లెట్లు,ఎస్.ఎల్.ఆర్ కు చెందిన నాలుగు ఖాళీ బుల్లెట్లు , 9ఎం.ఎం కు చెందిన 4 బుల్లెట్లు గుర్తించారు. నాలుగు బాంబులను కూడా లభించాయి. అయితే నాలుగు బాంబులు వంకాయ బాంబులుగా అనుమానిస్తున్నారు. బుల్లెట్లు వెలుగు చూసిన ఘటనపై శ్రీశైలం పోలీసులు ముమ్మరంగా విచారణ చేపట్టారు. బుల్లెట్లతో పాటు ఒక ఎర్రగుడ్డ లభించడంతో నక్సల్స్ సంచారం ఏమైనా ఉందా అని అనుమానాలు వ్యక్తంఅవుతున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా అనుమానాస్పదంగా పెద్దఎత్తున బుల్లెట్లు లభించడం శ్రీశైల మండల పరిధిలో కలకలం రేపింది. ఈ ఘటనపై ఆత్మకూర్ డీఎస్పీ రామాంజీనాయక్ పూర్తిస్థాయిలోదర్యాప్తుచేపట్టిన అనంతరం మీడియాకు వివరాలను వెల్లడిస్తామని సున్నిపెంట సీఐ తెలిపారు.

## సనాతన ధర్మరక్షణే ధ్యేయంగా భారతీయ జన సంఘ్ స్థాపన

**-నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు**



శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు

**నంద్యాల, మేజర్ న్యూస్:** సనాతన ధర్మరక్షణే ధ్యేయంగా భారతీయ జన సంఘ్‌ను శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్థాపించారని బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు అన్నారు. బిజెపి అధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమాన్ని జిల్లా బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ సాంస్కృతిక, ఆర్థిక జాతీయవాదమే పునాదిగా భారతీయ జన సంఘ్‌ను స్థాపించిన మార్గదర్శి అని, అఖండ భారతమే ఆదర్శంగా దేశ ప్రజల సంఘటితమే సిద్ధాంతంగా పనిచేసిన కర్మశీలి అని, ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహి చలేగాఅనినినదించిన ధైర్యశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేశ్వరరావు, అరుణ, చాందిని, మధు, గోపాల్, బాలముని, ఈశ్వర్, ఆచార్య రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## రోగాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** గిరిజన గూడెంలలో ఉన్న గిరిజనులు పౌష్టికాహారం తీసుకుంటూ రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి మహమ్మద్ బేగ్ తెలిపారు. సోమవారం మండలంలోని పాలచెరువు చెంచుగూడెంలో ఎస్‌డీపీ కార్యక్రమంలో భాగంగా టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డయేరియా, అంటు వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. క్షయ వ్యాధి అనుమానితులు ఉంటే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపార. గుట్కా, ఖైనీ, మద్యపానం వాటికి దూరంగా ఉండాలని అన్నారు. వర్షాకాలం కావడంతో కాచి చల్లార్చిన నీటిని తాగాలని అన్నారు. టీబీ సూపర్‌వైజర్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# కొళాయి కనెక్షన్ కోసం అవస్థలు



అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న కృపమ్మ

**బండిఆత్మకూరు రూరల్ ,మేజర్ న్యూస్ :** మంచినీటి కొళాయి కనెక్షన్ కావాలని రెండు నెలల నుండి అధికారుల చుట్టూ తిరుగుతున్న సమస్య పరిష్కారం కావడం లేదని దళిత మహిళ ఆవేదన వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా సోమవారం బండి ఆత్మకూరు తహశీల్దారు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ ఇచ్చింది. బండి ఆత్మకూరు గ్రామానికి చెందిన పంచాయతీ వార్డు మెంబర్ మాదాసు కృపమ్మ . మంచినీటి కొళాయి కోసం తాను మే నెలలో అధికారులకు దరఖాస్తు చేసుకున్నానని కొళాయి కనెక్షన్ ఇప్పించాలని అధికారులను వేడుకొంది. కొళాయి కనెక్షన్ కోసం స్థానిక సర్పంచ్ సిరిమాను సంధ్యకు విన్నవించగా కృపమ్మకు కూడా కొళాయి కనెక్షన్ ఇవ్వాలని ఆ ప్రాంత వాసులకు విన్నవించారు. ఈ విషయాన్ని అక్కడి వారు కూడా వ్యతిరేకించారు. ఎస్సీ కాలనీలో ఉన్న మిడుతూరి శేఖరు, మిడుతూరి పుల్లయ్య, మిడుతూరు ఏసన్న, శ్రీనివాసులు అను వారంతా నా మీదికి దౌర్జన్యంగా వచ్చి కొట్టడానికి వచ్చి నానా బూతులు మాట్లాడారని అధికారులకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొంది. ఈ విషయంపై నేను మా గ్రామ సర్పంచ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే ఎస్సై జగన్మోహన్ పోలీసులను పంపించడం జరిగిందని పేర్కొన్నారు. పోలీసుల సమక్షంలో పైపులైను తీసుకుంటూ ఉండగా మమ్మల్ని పోలీసులను కూడా అడ్డగించి నానా మాటలు మాట్లాడడంతో పోలీసు వారు కూడా ఇక్కడి నుంచి వెళ్లిపోవడం జరిగిందని పేర్కొన్నారు. నెల రోజుల నుండి ఈ విషయాన్ని నేను మా గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి కి ఎస్ఐకి చెబుతూ ఉన్నప్పటికీ వారు పట్టించుకోవడంలేదని అన్నారు. చివరకు గ్రామ విస్తరణాధికారి దృష్టికి సమస్యను తీసుకువెళ్లినప్పటికీ వారు కూడా రాజకీయ వచ్చిన కారణంగా ఏమీ చేయలేకపోయారని అన్నారు. ఎస్సీ కాలనీలో అందరూ కులాయి కనెక్షన్ తీసుకున్నారు అని నా ఒక్క కుటుంబానికి కనెక్షన్ ఇవ్వకుండా తిప్పుకుంటూ వేధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో అధికారులు వెంటనే చర్య తీసుకొని తనకు మంచినీటి కొళాయి కనెక్షన్ ఇప్పించవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కృపమ్మ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసింది. ఈ విషయంలో బాధితురాలి సమస్యను వెంటనే పరిష్కరించాలని మహిళా సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు రాజం రెడ్డి సుజాతమ్మ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో అధికారులు ఏ మాత్రం చర్య తీసుకుంటారో అన్న విషయం కొరకు వేచి చూడవలసిందే..

## 25న సర్వేయర్ల శాంతియుత నిరాహార దీక్ష



తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న సర్వేయర్లు

**దేవనకొండ మేజర్ న్యూస్ :** గ్రామ సర్వేయర్ల సమస్యలపై ఈ నెల 25న విజయవాడలో శాంతి యుతంగా రిలే నిరాహార ధీక్ష చేసేందుకు అనుమతి ఇవ్వాలని సోమవారం దేవనకొండ మండలంలోని సర్వేయర్ల సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్,పత్తికొండ ఆర్డీఒ కార్యాలయం నందు డియల్ఓయస్ కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మండల ప్రెసిడెంట్ షఫీవుల్లా,జనరల్ సెక్రెటరీ రాజశేఖర్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా గ్రామ సర్వేయర్లు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నా అధికారులు మా సమస్యలపై చలించడంలేదని ఆవేధనను వ్యక్తం చేశారు.కాబట్టి మ సమస్యలను పరిష్కారించాలని కోరుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రామ సర్వేయర్లు ఈ నెల 25న విజయవాడలో శాంతి యుతంగా రిలే నిరాహార ధీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు. మడలంలోని గ్రామ సర్వేయర్లు థామస్,ఈశ్వర్,షఫి, అశ్వర్ధ దితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**హొళగుంద, మేజర్ న్యూస్ :** హొళగుంద మండలం భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమం సోమవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ మండల అధ్యక్షుడు ఏఈఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు నేషనల్ కౌన్సిల్ నెంబర్ చిదానంద మాట్లాడుతూ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతీయ న్యాయవాది, విద్యావేత్త, రాజకీయవేత్త, కార్యకర్త, సామాజిక కార్యకర్త అని రాష్ట్ర మరియు జాతీయ ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ జాంటీ వీరేష్,జనరల్ సెక్రెటరీ ఉలిగన్న, మహేష్, కాశీ విశ్వనాథ్ గౌడ్, సీనియర్ లీడర్ జక్కన్న చారి, యువ మోర్చఅధ్యక్షుడు బసవ,బెనకప్ప, నిజగుణ ,చలవాది మల్లి రాజా బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు తల్లికి వందనం అమలు చేయాలి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీలకు తల్లికి వందనం, ప్రభుత్వం సంక్షేమపథకాలు అమలు చేయాలని సీఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యేసురత్నం, నాగరాజు, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) జిల్లా అద్యక్ష, కార్యదర్శులు షేబారాణి, నిర్మలాలు అన్నారు. సోమవారం అంగన్‌వాడీలకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, వేతనాలు పెంచాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, అంగన్‌వాడీలపై రాజకీయ వేదింపులు ఆపాలని కోరుతూ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వ సంక్షేమ



జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు

పథకాలన్నీ అమలు చేస్తామని, అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న అపరిస్కృత సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోపే వేతనాలు పెంచుతామని హామి ఇచ్చిందని అన్నారు. ఇచ్చిన హామీలతో పాటు రిటైర్డ్ అయిన అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ పెన్షన్లను, వికలాంగ పెన్షన్లు వర్తింపజేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డీఆర్‌వోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు మద్దులు, గౌస్, లక్ష్మణ్, యూనియన్ జిల్లా నాయకులు నిర్మలమ్మ, నాగరాణి, సునీత, వెంకట లక్ష్మి, రాజ్యలక్ష్మి, హరిత, శివలక్ష్మి, మంజుల, శ్రీదేవి, రేణుక, నాగమణి, పద్మ, లలితమ్మ, ప్రసన్న, పద్మావతి, దేవమ్మ, వసంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం సబ్సీడీతో సోయాబీన్ విత్తనాలు పంపిణీ



రైతులకు విత్తనాల పంపిణీ చేస్తున్న దృశ్యం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వేల్పనూరు, రేగడగూడూరు గ్రామాల రైతులకు నేషనల్ మిషన్ ఆన్ ఆయిల్ సీడ్స్ అండ్ ఎడిబుల్ అయిల్స్ స్కీమ్ నందు వ్యాల్యూచైన్ క్లస్టర్ ఎఫ్‌పీవో వేంపెంట వారి ద్వారా వంద శాతం సబ్సిడీతో సోయాబీన్ విత్తనాలను ఆయా గ్రామాల రైతులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ పథకం మొక్క ముఖ్య ఉద్దేశంపై మండల వ్యవసాయాధికారి స్వాతి మాట్లాడుతూ నూనెగింజల సాగు విస్తీర్ణం, దిగుబడులను పెంచాలనే ఉద్దేశ్యంతో రైతులకు సబ్సిడీ విత్తనాలను అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఒక ఎకరాకు 30 కిలోల చొప్పున 125 ఎకరాలకు విత్తనాలు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




గొడుగు అందజేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా వాసవీ క్లబ్ 209ఏ ఆధ్వర్యంలో వాసవీ క్లబ్ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న డాన్ టూ డస్క్ కార్యక్రమాన్ని నంద్యాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిధిలోని వివిధ వాసవీ క్లబ్‌లు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ పుణ్య క్షేత్రాలైన మహానంది, ఓంకారం అన్న సత్రాలలో భక్తుల సౌకర్యార్థం సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. చిన్మయ స్కూల్, శారదా విద్యాపీఠం పాఠశాలల్లో చిన్నారులకు నోటు బుక్కులు, పుస్తకాలు అందజేశారు. రైతులను, మాజీ సైని కులు, ఏఎన్ఎంలను ఘనంగా సన్మానించారు. చెప్పులు కుట్టుకునే వారికి గొడుగులు పంపిణీ చేశారు. గోశాలలో సే వా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ మొగు లూరు వెంకట రామసుధాకర్‌రావు, వాసవీ క్లబ్ 209ఏ వైస్ గవర్నర్ కుప్పం సత్యనారాయణ, నంద్యాల వాసవీ క్లబ్ 209ఏ జిల్లా గవర్నర్ సుబ్బరామయ్య, రీజనల్ చైర్‌పర్సన్ నాగశైలజ, జోనల్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి, నంద్యాల వనిత క్లబ్, బేతంచెర్ల వనిత క్లబ్, మహానంది ఫ్యామిలీస్ వాసవీ క్లబ్, తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించిన వాసవీ క్లబ్ సభ్యులను పలువురు అభినందించారు.

## 35 లీటర్ల నాటుసారా స్వాధీనం

### 2వేల లీటర్ల బెల్లంఊట ధ్వంసం



సారాను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

**డోన్, మేజర్‌న్యూస్ః** ప్రొహిబిషన్ , ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని డోన్ పట్టణం, ప్యాపిలి మండల పరిధి లోని అలేబాద్‌తాండాలలో నిర్వ హించిన దాడులలో దాదాపు 35 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని, 2వేల లీటర్లు నాటుసారాకు వినియోగించే బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు డోన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ జయరామ్ నాయుడు పేర్కొన్నారు. అనం తరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోన్ పట్టణంలోని తారకరామనగర్‌లో ఈడిగ లక్ష్మి అనే మహిళా సారా విక్రేత సారాను అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో నంద్యాల స్క్వాడ్‌తో చేసిన దాడులలో ఆమెను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుండి 15 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని అనంతరం ఆమెపై కేసు నమోదు చేశామన్నారు. అలాగే ప్యాపిలి మండల పరిధిలోని అలేబాద్‌తాండ గ్రామ శివారుల్లోని కొండల్లో ముదావత్ శంకర్‌నాయక్ అనే వ్యక్తి సారా తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి అతని వద్ద నుండి 20 లీటర్ల నాటుసారాతోపాటు సారాకు వినియోగించే 2వేల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, అతనిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడులలో డోన్ ఎన్‌ఫోర్స్‌మెం ట్, ప్రొహిబిషన్ సిఐ యం.జయరామ్‌నా యుడు, ఎస్సైలు ఓ.సోమశేఖర్‌రావు, పి.దౌలత్ ఖాన్, రమేష్‌బాబు, హెడ్ కానిస్టేబుల్ కె.నాగరా జు, కానిస్టేబుల్ ఉమకాంతరెడ్డి, బషీర్, గోపాల్‌సింగ్,రంగస్వామితదితర సిబ్బంది పాల్గొన్నారు.

**మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన ః-**

ఈనెల 26వ తేదిన జరగబోయే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్క రించుకొని సోమవారం పట్టణంలోని వెంకటే శ్వర డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు అవగావాన కల్పించినట్లు సిఐ యం.జయరామ్‌నా యుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి.దౌలత్‌ఖాన్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌రెడ్డి, కుళ్ళయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడలో పారిశుద్ధ్య కార్యక్రమం

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో సర్పంచ్ మేకల ఓబులేసు ఆధ్వర్యంలో సోమవారం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. బస్టాండ్ నుంచి చిన్నవంక మీదుగా ఉన్న మురుగు కాల్వను జేసీబీ సహాయంతో శుభ్రం చేయించి దోమలు వృద్ధి చెందకుండా వేస్ట్ అయిల్ చల్లించారు. ఇలా చేయడం వల్ల కాల్వలో మురుగునీరు నిల్వ ఉండకుండా ప్రవహించడానికి వీలవుతుంది. వర్షపు నీరు ఎక్కడే కానీ నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో బోధన భాష తెలుగులో ప్రవేశపెట్టాలి

**– తెలుగు భాష పరిరక్షణ సదస్సుకు తరలిరండి**



**సదస్సు గోడపత్రికలు విడుదల చేస్తున్న దృశ్యం**

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ ః** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బోధన భాష తెలుగులో ప్రవేశపెట్టాలని టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య అన్నారు. సోమవారం టీజీవి కళాక్షేత్రంలో ఏపి రాష్ట్ర స్థాయి తెలుగు భాషా పరిరక్షణ సమితి సదస్సు కమిటీ వారి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు కేసి కల్కూర, ఉపాధ్యక్షులు ఆర్కే శర్మ, కార్యదర్శి డాక్టర్ డి పార్వతిలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర స్థాయి తెలుగు భాష పరిరక్షణ సదస్సు కార్యక్రమాన్ని జూలై 12, 13వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశానికి మార్గదర్శకంగా మారిన మన తెలుగు భాష నేడు కనుమరుగై పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాపట్లలో కొండా వెంకటప్ప అధ్యక్షతన మొదటిసారిగా ఆంధ్ర మహాసభ జరిగిందని ఆ తర్వాత 1924లో మహాత్మగాంధీ అధ్యక్షతన బెలగాం గ్రామంలో రాష్ట్రాలు భాషా ప్రాతిపదికపైన కావాలని రాష్ట్రాలలో ప్రజల భాషలోనే పరిపాలన జరగాలని ఆనాడే ఉద్బోధించారని, ఆనాడు ఎందరో నాయకులు తెలుగు భాషను కాపాడేందుకు ఎంతో కృషి చేశారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలుగు భాషను కాపాడే దశలో ఏ రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు కృషి చేయడం లేదని వాపోయారు. నేడు పాఠశాలల్లో ఇంగ్లీష్‌ను మొదటి భాషను ప్రవేశపెట్టి తెలుగు భాషకు తూట్లు పొడుస్తున్నారన్నారు. ప్రభుత్వాలు తప్పనిసరిగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మాతృభాష తెలుగును బోధన భాషగా ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే న్యాయస్థానంలో కోర్టులో తీర్పు తెలుగులోనే వెలువడే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ప్రపంచీకరణ వల్ల మాతృభాషకు తీవ్ర ప్రమాదం రానుందన్నారు. తెలుగు భాషను రక్షించుకునే బాధ్యత, కాపాడుకునే బాధ్యత ప్రతిఒక్కరి మీద ఉందని ఆమె తెలిపారు. తెలుగు భాషా పరిరక్షణ సదస్సు కమిటీకి అధ్యక్షులుగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ వ్యవహరిస్తున్నారని అన్నారు. జూలై 12న జిల్లా కేంద్రంలోని కొండారెడ్డి బురుజు వద్ద తెలుగు తల్లికి పూలమాల అలంకరణ చేసి అక్కడి నుండి కలెక్టరేట్ మీదుగా డీజీపి కళాక్షేత్రం సమావేశానికి పాదయాత్ర ద్వారా కార్యక్రమాన్ని నిర్వహించబోతు న్నట్లు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు గోడపత్రికలను విడుదల చేశారు.

# మానసిక దివ్యాంగుల సంక్షేమానికి కృషి



**మానసిక వికలాంగులతో మాట్లాడుతున్న లీలా వెంకట శేషాద్రి**

**కల్లూరు, మేజర్‌న్యూస్ ః** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో మానసిక వికలాంగుల సంక్షేమం కొరకు కృషి చేస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి తెలిపారు. సోమవారం పెంచికలపాడు విశ్వభారతి ఆసుపత్రి నందు మానసిక వికలాంగుల విభాగాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మానసిక వికలాంగులను కలిసి మాట్లాడారు. న్యాయపరమైన హక్కుల గురించి వారికి తెలియజేశారు. వికలాంగుల ఆరోగ్య, సంరక్షణ గురించి అలాగే వారికి అందుతున్న ఆహార, వైద్య సదుపాయాల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మానసిక వికలాంగులకు న్యాయ సహాయం అందించడం కోసం ఎల్ఎస్‌యుఎం కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి హాస్పిటల్ డాక్టర్ మహేంద్ర కుమార్, డాక్టర్ శివశంకర్ రెడ్డి, సైక్రియాటిస్ట్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కోసిగి ఎంపిడిఓగా ఈశ్వరయ్య



**ఎంపిడిఓగా ఈశ్వరయ్యస్వామి**

**కోసిగి మేజర్ న్యూస్ :** కోసిగి మండల ఎంపిడిఓగా ఈశ్వ రయ్యస్వామిని నియమించ డం జరిగింది. ఇన్‌చార్జ్ ఎంపిడిఓగా పనిచేస్తున్న వెంకటేశర్లు స్థానంలో ఈశ్వరయ్యస్వామిని ఎంపిడిఓను నియమించారు. సిబెళగల్ గ్రామంలో డిప్యూటీ ఎంపిడి ఓగా పనిచేస్తూ ఆలూరుకు బదిలీ కావడం జరిగింది. ఆలూరు డిప్యూటీ ఎంపిడిఓగా ఉంటూ మంత్రాలయం, కోసిగి మండలాలకు ఇన్‌చార్జి ఎంపిడిఓగా నియమించినట్లు ఆయన తెలిపారు. సోమవారం ఆయన ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టారు. ఇన్‌చార్జి ఎంపిడిఓగా పనిచేస్తున్న వెంకటేశర్లు ప్యాపిలీకి బదిలీ అయ్యారు.

# సమాచారశాఖ డీఐపీఆర్వోగా పురుషోత్తం



**బాధ్యతలు స్వీకరిస్తున్న డీఐపీఆర్వో సిహెచ్ పురుషోత్తం**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారిగా సిహెచ్ పురుషోత్తం సోమవారం పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో డీపీఆర్వోగా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదిలీపై నంద్యాల జిల్లాకు రావడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి సలహాలు, సూచనలు పాటిస్తూ శాఖాపరంగా జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు. ఈసందర్భంగా నూతన డీపీఆర్వోకు సిబ్బంది అభినందనలు తెలిపారు.

**బదిలీపై వెళ్లిన మల్లికార్జునయ్యకు సన్మానం :** నూతనంగా నంద్యాల జిల్లా ఏర్పడినప్పటి నుంచి డీపీఆర్వోగా మరియు ఇన్‌చార్జి డీఐపీఆర్వోగా సమర్థవంతంగా పనిచేసి అన్నమయ్య జిల్లాకు బదిలీ అయిన మల్లికార్జునయ్యకు నంద్యాల నంద్యాల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది సోమవారం కలెక్టరేట్‌లోని ఆ శాఖ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మల్లికార్జునయ్య నుంచి నూతనంగా డీఐపీఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన పురుషోత్తం, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, పబ్లిసిటీ అసిస్టెంట్లు ఆంజనేయులు , ఇష్తేకర్ అహమ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది మల్లికార్జునయ్య చేసిన సేవలను కొనియాడారు. డీపార్వోగా ఇక్కడ పనిచేసిన కాలంలో సమాచార శాఖకు అటు జిల్లా ఉన్నతాధికారులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో గుర్తింపు వచ్చిందని అలాగే శబూఖలోని ఉన్నతాధికారుల మన్ననలు కూడా అందుకున్నారని ప్రసంసించారు. మల్లికార్జునయ్య మాట్లాడుతూ నూతన జిల్లాలో ఒడిదుడుకులను అధిగమించి జిల్లా ఉన్నతాధికారులు, డీఐపీఆర్ఓ సిబ్బంది, మీడియా మిత్రుల సహకారంతో సమాచార శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించడగలిగానన్నారు. కష్టపడి పనిచేస్తే ఎవరికైనా గుర్తింపు వస్తుందని చెప్పారు.



**బదిలీపై వెళ్తున్న మల్లికార్జునయ్యను సన్మానిస్తున్న డీఐపిఆర్వో, సిబ్బంది**

# నిధుల జల్లు గోరుకల్లు రిజర్వాయర్‌ను నిలబెడుతుందా



**బొజ్జా దశరథరామిరెడ్డి**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :గోరుకల్లు రిజర్వాయర్‌కు అనుమతులు లభించి 30 సంవ త్సరాలైనా పూర్తి కాకపోవడం అటుంచి అసంపూర్తి గా నిర్మాణమైన రిజర్వాయర్ ఆచూకీ కూడా లే కుండా పోయే పరిస్థితి దాపురించిందని అసంపూ ర్తిగా ఉన్న రిజర్వాయర్ నిర్మాణాన్ని పూర్తి చేయడా నికి కృషి చేయాల్సిన నాయకులు, ఆ పని చేయకపోగా రిజర్వాయర్ లో అధిక స్థాయిలో మేమే నీరు నిలబెట్టాం అని గొప్పలు చెప్పుకోవడానికి పడిన గోరుకల్లు రిజర్వాయర్, ఎస్ఆర్‌బీసీ ఆయ కట్టుకు శాపంగా మారిందని రాయలసీమ సాగు నీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ శ్రీభాగ్ ఒడంబడికను గౌరవిస్తూ రాయలసీమలో చేపట్టిన ఏకైక ప్రాజెక్టు ఎస్ఆర్ బిసి అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంజ య్య ముఖ్యమంత్రిగా ఎస్ఆర్‌బిసి ప్రాజెక్టు నిర్మా ణానికి అంకురార్పణ చేశారు. వెనుకబడిన రాయలసీ మలోని 1,90,000 ఎకరాలలో సిరులు కురిపించే అవకాశం ఈ ప్రాజెక్టు కల్పించింద న్నారు. ఈప్రా జెక్టు కల్పించిందన్నారు. గోరుక ల్లు రిజర్వాయర్ నిర్మాణానికి జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ బొజ్జా వెంకటరెడ్డి కృషితో ప్రధానమంత్రి పివి నరసింహరావు సహకారంతో కేంద్ర జలవనరుల శాఖ అనుమతులు లభించా యని బొజ్జా గుర్తు చేశారు. గోరుకల్లు రిజర్వా యర్ అసంపూర్తి నిర్మాణం నిర్వహణ లోపాల వల్ల దిగజారిన రివిట్‌మెంట్ వల్ల గోరుకల్లు రిజర్వా యర్ భద్రతపై భయాందోళనలు సాగునీటి రంగ నిపుణులు సైతం వ్యక్తపరుస్తూనే ఉన్నారని తెలిపారు. గోరుకల్లు రిజర్వాయర్ నిర్మాణం మరమ్మతులకు వరద వెల్లువలాగా నిధులు రావాల్సి ఉంటే నిధుల జల్లు అంటూ వెక్కిరిస్తూ ఎన్నేళ్లు రాయలసీమ సమాజాన్ని పాలకులు చులకనగా చూస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**– నగరపాలక అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ**



**ప్రజా ఫిర్యాదులు తీసుకుంటున్న అదనపు కమీషనర్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** ప్రజా ఫిర్యాదులు అధికారుల దృష్టికి రాగానే వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని నగరపాలక అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయలలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 29అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కమీషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, టిడ్కో అధికారి పెంచలయ్య, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం



**మాట్లాడుతున్న డాక్టర్ పి శాంతికళ**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** ఆశా కార్యకర్తల నియామకం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి శాంతికళ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ మరియు అర్బన్ ఆశా ఉద్యోగాల భర్తీ నిమిత్తం జిల్లాలోని గ్రామీణ ప్రాంతంలో 32, పట్టణ ప్రాంతంలో 12 ఖాళీలు మొత్తం 44ఆశా కార్యకర్త ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. అభ్యర్థులకు ఉండవలసిన విద్యార్హతలు, జీతము మొదలగు వివరాలు దరఖాస్తు నమూనాలు హెచ్‌టిటిపిఎస్://కర్నూలు.ఏపి.జిఓవి.ఇన్/ వెబ్‌సైట్ నందు పొందుపరచడమైందని తెలిపారు.

# విద్యుత్ శాఖ నిబంధనల ప్రకారమే బదిలీలు చేపట్టాలి

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ ః** విద్యుత్ శాఖ నిబంధనల ప్రకారమే ఎనర్జీ అసిస్టెంట్ (జూనియర్ లైన్‌మెన్ (గ్రేడ్–2) బదిలీలు చేపట్టాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు), ఎస్‌పిడిసిఎల్ కంపెనీ కమిటీ ఉపాధ్యక్షులు పి నాగరాజులు డిమాండ్ చేశారు. సోమవారం విద్యుత్ శాఖ కర్నూలు జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం ఉమాపతికి ఆయన చాంబర్‌లో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019లో గత ప్రభుత్వం ఎనర్జీ అసిస్టెంట్ (జూనియర్ లైన్‌మెన్ (గ్రేడ్–2) 7,529మందిని విద్యుత్ శాఖ యాజమాన్యం గ్రామ సచివాలయంలో నియమించడం జరిగిందన్నారు. వీరందరు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నారన్నారు. ఇలాంటి ఎనర్జీ అసిస్టెంట్స్ (జూనియర్ లైన్‌మెన్ (గ్రేడ్–2)లను గ్రామ సచివాలయ ఉద్యోగులతో సంబంధం లేకుండా విద్యుత్ శాఖ యాజమాన్యం ఇచ్చిన నియమ నిబంధనల ప్రకారం బదిలీలను చేపట్టాలని డిమాండ్ చేశారు.

# శ్రీశైలంలో తెలంగాణ మంత్రి ప్రత్యేక పూజలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలంలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న మం త్రికి ఆలయ అధికారులు,అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు.దర్శనం అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండ పంలో వేద పండితులు వేద ఆశీర్వచరులు వల్లించగా..ఈవో శ్రీనివాస రావు శేష వస్త్రం,లడ్డూ ప్రసాదాలు,చిత్రపటంతో మంత్రిని సత్కరించారు.



**ఆలయ ప్రాంగణంలో మంత్రి దామోదర రాజనర్సింహ**

# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి : జేఏసి



నిరసన చేస్తున్న ఉద్యోగులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**మున్సిపల్ కార్పొరేషన్, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్పొరేషన్ జేఏసి డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌లోభాగంగా సోమవారం ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సచివాలయ సెక్రటరీలు అందరికి రూల్స్ రూపకల్పన చేయాలని, సరైన ప్రమోషన్ కల్పించాలన్నారు. కార్యదర్శుల విధులపై స్పష్టత ఇస్తూ మిగిలిన సిబ్బందిని ఎక్కడ ఉపయోగించుకుంటారో స్పష్టత ఇవ్వాలన్నారు. బదిలీలపై ఇచ్చిన జీఓ ఎంఎస్ నెం : 5ను తక్షణమే సవరించి అందులో మండలం కాకుండ వార్డు కార్యదర్శులందరికి ఎలక్షన్ వార్డును ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. ప్రమోషన్లు అయ్యాకనే ట్రాన్స్‌ఫర్ చేయాలన్నారు. నోషనల్ ఇంక్రిమెంట్లు, 9నెలల అరియర్స్, బకాయి ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. సచివాలయాల్లో కనీస సదుపాయాలను వెంటనే కల్పించే విధంగా ఆదేశాలు జారీ చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగుల సమస్యలపై అన్ని క్యాడర్ల ఉద్యోగ సంఘాలను వెంటనే చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు శివ ప్రసాద్ , రవి, చక్రధర్, శివశంకర్, మనోహర్, పరంధాముడు, భీమ్‌రాజు, మేరీ, జ్యోష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యూరాలజీ విభాగంలో
# అరుదైన శస్త్రచికిత్సలు



శస్త్రచికిత్స చేయించుకున్న పేషెంట్లతో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలోని యూరాలజీ విభాగంలో మూడు అరుదైన శస్త్ర చికిత్సలు చేశామని ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన మాట్లాడుతూ క్యాన్సర్‌కు సంబంధించిన మూడు సర్జరీలను వైద్యులు పి ముత్యశ్రీ, యూరో అంకాలజిస్ట్ సూపూరి బాల రవితేజ, మత్తు డాక్టర్ మురళీ, డా. ప్రభాకర్ ఆధ్వర్యంలో సర్జరీలు చేసినట్లు తెలిపారు. పేషెంట్లకు ఎటువంటి ఖర్చు లేకుండా, కుట్లు లేకుండా ఉచితంగా శస్త్ర చికిత్సలు చేశామన్నారు. కోడుమూరుకు చెందిన 75సం॥ల భావన్న మూత్రం నుంచి కుడి కిడ్నీకి క్యాన్సర్ ఉండడంతో దీనిని ల్యాప్రోస్కోపిక్ పద్ధతిలో కిడ్నీ, మూత్ర సంచిని తొలగించామన్నారు. ఎమ్మిగనూరుకు చెందిన 55ఏళ్ల శ్రీనివాసులు అనే పేషెంట్ హెపటైటిస్ బి అనే వ్యాధితో బాధపడుతూ ఉండేవాడు అతని కుడి కిడ్నీలో క్యాన్సర్ ఉండడంతో ల్యాప్రోస్కోపిక్ ద్వారా శస్త్ర చికిత్స చేశామన్నారు. ఆత్మకూరుకు చెందిన 59ఏళ్ల ఆఫ్తాల్ బీకి ఎడమ ఎడ్రినలిన్ గ్రంధిలో 12సెం.మీల క్యాన్సర్ గడ్డ ఉండగా శస్త్ర చికిత్స చేసి తొలగించినట్లు తెలిపారు.

## ప్రజా సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి
### – జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** పిజిఆర్‌ఎస్‌లో వచ్చిన ప్రజా సమస్యలను వేగవంతంగా, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జెసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జెసి ఫిర్యాదుల పరిష్కారాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, ఎట్ టు వ్యూలో ఏ ఒక్క అర్జీ కూడా ఉండకూడదన్నారు. సిఎంఓ గ్రీవెన్స్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సిఎంఓ గ్రీవెన్స్‌కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 7, కర్నూలు ఆర్డీఓ వద్ద 4, పత్తికొండ ఆర్డీఓ వద్ద 3, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి, విద్య శాఖ, పశు సంవర్ధక శాఖ, డిఆర్‌డిఏ పిడిల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్‌లో ఉన్నాయని వాటిని బియాండ్ ఎస్‌ఎల్‌ఏ వెళ్లకుండ పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ డిఆర్‌ఓ వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేయర్‌లు పెన్‌డౌన్



**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండల సర్వేయర్‌లుగా పనిచేస్తున్న అధికారులు విధులు బహిష్కరించి పెన్‌డౌన్ చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా సోమవారం సర్వేయర్‌లు మధుసాయి, సుంకన్నతోపాటు మరో కొంతమంది సర్వేయర్‌లు ధర్నాచేపట్టి పెన్‌డౌన్ చేపడుతున్నామని వారు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా సర్వేయర్‌ల పేరుతో వెట్టిచాకిరీ చేస్తున్నామన్నారు. ఉద్యోగభద్రత కల్పించినా.. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికి వరకు సీనియార్టీలకు సంబంధించి ఎలాంటి ప్రమోషన్‌లు లభించలేదని ప్రభుత్వ అలవెన్సులు ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని జీతాలుపెంచి టి.ఎ. డి.ఏ.లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే భూ సర్వేయర్‌లకు బదీలు చేపట్టడం లేదని వెంటనే బదిలీలు చేపట్టి ముఖ్యంగా మహిళలకు తమ జిల్లాలోనే పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని ఆర్ఐకి అందజేశారు.

## విద్యార్థులకు
# ఉచిత ఉపకరణాలు పంపిణీ



వీల్‌చైర్‌ను అందచేస్తున్న విద్యాశాఖ అధికారులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఉచిత ఉపకరణాలను మండల విద్యా శాఖ అధికారులు ఓంకార్ యాదవ్, జి శ్రీధర్ బాబులు సోమవారం దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని విభాగాల వారికి సన్మాన అవకాశాలను కల్పించేందుకు అలాగే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి విద్యాభ్యాసంలో మరింత ఆసక్తిని కలిగిస్తాయని అన్నారు. తెలుగు శ్రావణి, బి హరి విద్యార్థులకు వినికిడి యంత్రాలు, డి రేష్మకు రోలేటర్ పరికరాన్ని, చంకకర్ర, ముళ్ళ ఆఫ్రిన్‌కు వీల్‌చైర్‌ను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎస్ ప్రధానోపాధ్యాయుడు హేమాంబరరెడ్డి, ఉయ్యాలవాడ ఐడిఎస్ఎస్ ఉపాధ్యాయుడు జి విజయ కుమార్, భవిత ఐఆర్‌పిలు, మండల సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# బసవన్నకు పంచామృత అభిషేకాలు



మహానంది క్షేత్రంలో బసవన్నకు అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యాలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రంలో గర్భాలయం నందు వెలసిన బసవన్న (నందీశ్వరుడు)కు ఘనంగా పంచామృతాభిషేకాలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం జేష్ట బహుళ త్రయోదశి మహా ప్రదోషకాలంలో వేదపండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మల వేదమంత్రాలతో ఆలయ అధికారులచే, భక్తులచే అభిషేక పూజలను నిర్వహించారు. ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, కంకణధారణ గావించి పంచామృతాలు, విశేష ద్రవ్యాలతో స్వామివారిని అభిషేకించారు. ప్రత్యేక అలంకారణతో దర్శనం కల్పించారు.

## కాంపౌండ్ వాల్‌ను నిర్మించండి
### డోన్ పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు



మున్సిపల్ చైర్మన్‌తో మాట్లాడుతున్న సభ్యులు

**డోన్, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బెరెల్ గ్రౌండ్‌లో వర్షాల కారణంగా కూలినటువంటి ప్రహరిగోడను నిర్మించాలని డోన్ పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌ను కోరారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్‌తో వారు మాట్లాడుతూ బెర్రి గ్రౌండ్ కాంపౌండ్ వాల్ నిర్మించుటకు డిజైన్, ఎస్టిమేషన్ ప్రక్రియ పూర్తి అయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని పాస్టర్ అసోసియేషన్ సభ్యులకు చైర్మన్ సప్తశైల రాజేష్ వివరించారు. అనంతరం సభ్యులు చైర్మన్ సప్తశైల రాజేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్‌హుస్సేన్, కౌన్సిలర్లు నాగేంద్రమూర్తి, సిపిఐ సుంకయ్య, మున్సిపల్ కమీషనర్ ప్రసాద్‌గౌడ్, డిఈ రఘు, ఏఈ సురేష్, పాస్టర్ అసోసియేషన్ సభ్యులు ఆదామ్, మద్దయ్యలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటే...
## బంగారు భవిషత్ : స్టేషన్ హౌస్ ఆఫీసర్ మోహన్ రెడ్డి




మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ అధికారులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి మాదక ద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలని, పాశ్చాత సాంప్రదాయాలను అలవర్చుకొని మాదకద్రవ్యాల వాడకం ఫ్యాషన్‌గా చేసుకోకుండా వాటికి దూరంగా ఉంటేనే ప్రతి విద్యార్థిగా బంగారు భవిషత్ సొంతమవుతుందని ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎక్సైజ్ శాఖ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహ కార్యక్రమాన్ని నిర్వహించడమైంది. ఈ సందర్భంగా హౌస్ ఆఫీసర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, వాటి దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వివరించామన్నారు. నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు మాదక ద్రవ్యాల వాడకాన్ని ఫ్యాషన్‌గా మార్చుకొని బంగారులాంటి భవిషత్‌ను చేతురాల నాశనం చేసుకుంటున్నారని, ఇది మాదక ద్రవ్యాలపై అవగాహన లేకపోవడమేనని అన్నారు. ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రతి ఒక్కరికి మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించి విద్యార్థులకు ఉజ్వల భవిషత్‌ను అందించాలన్నదే ధ్యేయమన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసిన ఎక్సైజ్ పోలీసులకు సమాచారం ఇచ్చి మాదకద్రవ్యరహిత సమాజ స్థాపనలో విద్యార్థులు భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఎక్సైజ్ శాఖ పోలీసులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల వద్ద
# కొండచిలువ కలకలం

**బండి ఆత్మకూరు రూరల్ ,మేజర్ న్యూస్ :** ఉపాధి పనుల రోజు రోజుకు ప్రమాదం గా మారుతుంది. ప్రమాదమని తెలిసిన పూట గడిచేందుకు మహిళలు ఉపాధి పనులకు వెళ్లాల్సిన దుర్భర పరిస్థితులు ఉన్నాయి.సోమవారం బండి ఆత్మకూరులో ఉపాధి పనులకు వెళ్లిన కూలీలకు పంట కాలువలో పెద్ద కొండచిలువ దర్శనమిచ్చింది. దీంతో అక్కడి మహిళలంతా కొండచిలువను చూసి పరుగులు తీశారు. అక్కడున్న కొంతమంది కొండలచిలువను తరిమేసే ప్రయత్నాలు చేయగ,



కొండచిలువ అక్కడి నుండి వెళ్లిపోవడంతో ఉపాధి కూలీలు హమ్మయ్య అంటూ ఊపిరి తీసుకున్నారు. గత మూడు రోజుల క్రితం రామ సుబ్బమ్మ అనే మహిళ ఉపాధి పనులకు వెళ్లి పాము కాటు గురై ఆసుపత్రి పాలయ్యింది. కాలువలో పనిచేస్తున్న రామసుబ్బమ్మను పాము కాటు వేసింది. దీంతో ఆమె వెంటనే బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకోగా వైద్యుల ఆమెకు ప్రథమ చికిత్స చేసి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉపాధి పనులకు వెళ్తున్న వారు పాముకాట్లకు గురి అవుతుండడం మండలంలో తరచుగా జరుగుతున్నాయని బిక్కు బిక్కు మంటూ పనులు చేస్తున్నామని ఉపాధి కూలీలు ఆందోళనలో ఉన్నారు. మండలంలో ఇప్పటికే ఐదారు మంది మహిళలు పాముకాట్లకు గురయ్యారు.

# దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరిస్తాం

**-పిజిఆర్ఎస్ కార్యక్రమంలో తహశీల్దార్ వెల్లడి..**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** పిజిఆర్ఎస్ దరఖాస్తులను నీర్ణత సమయంలో నాణ్యతతో పరిశీలిస్తామని మండల తహశీల్దార్ వెంకటలక్ష్మి అన్నారు. మండలంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రజలనుండి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ దరఖాస్తులను వెను వెంటనే నాణ్యతతో పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.ఎక్కువగా జాయింట్ ఎల్పిఎం,విస్తీర్ణం వ్యత్యాసం వంటి సమస్యలపై దరఖాస్తులు అధికంగా వచ్చాయని తహశీల్దార్ తెలిపారు.దేవుని మాన్యం భూములను పరిరక్షించాలని గొల్లల దొడ్డి గ్రాస్తులు తహశీల్దార్ వినతి పత్రం అందించారు.ఇందులో భాగంగా స్థానిక బెళగల్ గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 421కు స్వయంగా వెళ్లి సమస్యను పరిశీలించి పరిష్కరించారు. ఏఓ. మల్లేష్ కుమార్, మండల సర్వేర్ నాగభూషణం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పిజిఆర్ఎస్ లోప్రజలనుండి వినతులను స్వీకరిస్తున్న తహశీల్దార్

# క్రీడాకారులను ప్రోత్సహించాలి – బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. సోమవారంనాడు బనగానపల్లె పట్టణంలో ఓ ప్రవేటు పాఠశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలంపిక్స్‌డేను ఘనంగా నిర్వహించారు. బనగానపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వొలంపిక్ టార్చ్ , వొలంపిక్ డే రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బి.సి రాజారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ ఒలంపిక్ డే దినోత్సవాన్ని జూన్ 23వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారన్నారు. ఆధునిక ఒలంపిక్‌డేకు పుట్టుకగా ప్రపంచ దేశాల ఐక్య సామరస్యానికి ప్రతీకగా ఒలంపిక్ డేను నిర్వహిస్తారన్నారు. ప్రజలను ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం మరియు వివిధ క్రీడా కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.



ర్యాలీలో పాల్గొన్న బి.సి రాజారెడ్డి

# గ్రామ సర్వేయర్ల సమస్యలు పరిష్కారించాలి

**సంజామలమేజర్,న్యూస్ః** గ్రామ సర్వేయర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపట్ల ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ సర్వేయర్ల సమస్యలు పరిష్కరించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడతామని గ్రామ సర్వేయర్ల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలిపారు. జి.ఒ నెం. 1 ప్రకారం హేతుబద్దీకరణలో భాగంగా మిగులు సిబ్బంది అయిన 4722మంది వి.ఎస్‌ల భవిష్యత్తుపై సమగ్ర నివేదిక సమర్పించాలి. జి.ఒ నెం. 161 ప్రకారం జి.ఆర్ 3 నుండి గ్రేడ్ 2గా హోదా మార్చినందున పే స్కేల్‌లో తగిన మార్పులు చేయాలి. అన్ని జిల్లాలో సినియార్టీ లిస్టులను వెంటనే పబ్లిష్ చేయాలి. గ్రేడ్ 1 కేడర్ స్ట్రీరింగ్ ఫైనల్ చేయాలి. అర్హత కలిగిన వారు అందరికి పదోన్నతి వచ్చేలా సర్వీస్ రూల్స్‌లో తగిన మార్పులు చేయాలి. నేటి వరకు జరిగిన రీ సర్వేలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలి. పైన పేర్కొన్న డిమాండ్‌ల విషయం అయి అన్ని జిల్లాల డి.ఎస్.ఎల్.ఒ, జె.సి, డి.సీలకు జిల్లా కార్యవర్గ సభ్యులు అందరూ కూడా వినతీ పత్రాలు అందజేస్తూ రాష్ట్ర కార్యవర్గం వారు తీసుకున్న నిర్ణయాలకు మద్దతుగా సహకరించాలని తెలిపారు.


వినతీపత్రం అందజేస్తున్న దృశ్యం

# వైసీపీ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన దారా సుధీర్

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని వైసీపీ నాయకుడు నరసింహ యాదవ్ తండ్రి సుంకన్న వారం క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక మండల నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న నందికొట్కూరు వైసీపీ ఇన్‌చార్జి డాక్టర్ దారా సుధీర్ సోమవారం నరసింహ యాదవ్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి సుంకన్న చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమైన విషయమని, కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని, అన్ని విదాలా వైసీపీ పార్టీ అండగా ఉంటుందని, నీవే కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించాలని నరసింహ యాదవ్‌కు సూచించారు. ఆయన వెంట వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు నరేష్‌రెడ్డి, యువనాయకులు తరుణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు చిన్నమల్లయ్య, ఎర్రన్న, తదితరులు ఉన్నారు.



## ఘనంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 73వ వర్ధంతి వేడుకలు

**తుగ్గలి,మేజర్ న్యూస్:** తుగ్గలి మండల కేంద్రమైన తుగ్గలిలో సోమవారండాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుగ్గలి బిజెపి సీనియర్ నాయకుడు లక్ష్మణ స్వామినాయుడు,మండల అధ్యక్షులు లక్ష్మన్న మాట్లాడుతూ సమైక్య స్ఫూర్తి ప్రదాత ఆర్టికల్ 370 రద్దుకు వారి అంశం ప్రధాన కారణమని నిజమైన దేశభక్తులకి ఇవే మా ఘన నివాళులు అని అన్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఆర్కే సురేంద్ర ,బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి కే నాగేంద్ర,బిజెపి నాయకులు రంగయ్య ,దేవేంద్ర, బాలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**

రాష్ట్ర ప్రభుత్వం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను సోమవారం మండల పరిధిలోని జక్కసానికుంట్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు గ్రామ టిడిపి నాయకులు ఆదిరెడ్డి, జయరామయ్య, విద్యా కమిటీ చైర్మన్ లింగమయ్య మరియు ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు.


విద్యార్థినికి మిత్ర కిట్లను అందిస్తున్న టిడిపి నాయకులు, ఉపాధ్యాయులు

## సొంత మండలాలలో పని చేసే వెసులుబాటును కల్పించాలి


సచివాలయ ఉద్యోగులు ఆందోళన చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** సచివాలయ ఉద్యోగులు స్వంత మండలంలో పనిచేసే వెసులుబాటును ప్రభుత్వం కల్పించాలని సచివాలయ సిబ్బంది డిమాండ్ చేశారు. ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం సచివాలయ ఉద్యోగులు తమ సమస్యలపై ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ ఇంక్రిమెంట్లు, జాబ్ చార్ట్ అమలు, సీనియర్ అసిస్టెంట్‌గా పే స్కేల్ వర్తింపు తదితర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగుల సంఘ నాయకుడు బాలస్వామిఆధ్వర్యంలోకమిషనర్‌కిశోర్‌కు వినతి పత్రం సమర్పించారు.

## ఈ నెల 28 వ తేదీ నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**15 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక**



**నంద్యాల టౌన్ ,మేజర్ న్యూస్:** ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28 వ తేదీ శనివారం ఉదయం 9 గంటల కు ది గెలివిస్ విద్యాలయ పాఠశాలలో నంద్యాల జిల్లా స్థాయి 15 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ డైరెక్టర్, గెలివి వెంకటేశ్వర విద్యాలయ కరస్పాండెంట్ గెలివి వశిష్ట ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 27 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జూలై నెల 12, 13 వ తేదీల్లో వైజాగ్ లో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.

## ఎంపీడీవో కార్యాలయంకు టైపిస్టు నియామకం

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయం కారుణ్య నియామకంలో నూతనంగా టైపిస్ట్‌గా రూపశి రాజ్ నియమితులయ్యారు నియామక పత్రాలను ఎంపిపి వీరభద్రుడు, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అందజేయడమైనది. విధులు బాధ్యతాయుతంగా సక్రమంగా నెరవేర్చి తల్లిదండ్రులకు,అధికారులకు మంచి సూచించారు. సీనియర్ సహా యకులు నరసింహ బాబు, తోడేళ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య సిబ్బంది ఉన్నారు.


ఎంపిపి, ఎంపిడీవోకులకు నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

## కంది మరియు సోయాబీన్స్ విత్తనాలు పంపిణీ


కంది మరియు సోయాబీన్ విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**గడివేముల మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గడివేముల వ్యవసాయ అధికారి కార్యాలయము నందు సోమవారం నాడు వ్యవసాయ అధికారి పవన్ ఆధ్వర్యంలో కంది మరియు సోయాబీన్ విత్తనాలను టిడిపిమండల కన్వీనర్‌దేశం సత్యనారాయణరెడ్డి, పాణ్యం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమణారెడ్డి, సర్పంచ్ రవణమ్మ చేతుల మీదుగా రైతులకు కంది మరియు సోయాబీన్ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సద్వినియం చేసుకోవాలన్నారు. రైతులకు ఎల్ఆర్‌జి–52 రకం 8 క్వింటాల కంది విత్తనాలను మరియు కెడిఎస్ రకం 225 క్వింటాల సోయాబీన్ విత్తనాలను పంపించేశామని వ్యవసాయ అధికారి పవన్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని తెలిపారు.

## విద్యార్థుల ఫీజు పోరు ఆందోళనకు తరలి వెళ్లిన తుగ్గలి వైసిపి నేతలు

**తుగ్గలి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇంతవరకు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో తుగ్గలి మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు సోమవారం కర్నూల్ కలెక్టరేట్ వద్ద జరిగిన ఫీజు పోరు దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నారాయణ నాయక్,శ్రీరంగడు, నగేష్ యాదవ్, సుధాకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి,ముని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



## ఆళ్లగడ్డ శివారులో బియ్యం లోడ్ లారీ బోల్తా


బియ్యం లారీ బోల్తా పడిన దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణ శివార్లలోని కాసింతల బైపాస్ రోడ్డు సమీపంలో బియ్యం ప్యాకెట్ల లోడుతో వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. సోమవారం ఉదయం నెల్లూరు నుండి కర్నూల్ వైపు వెళ్తున్న లారీ కుక్క అడ్డుగా రావటంతో డ్రైవర్ దాన్ని తప్పించబోయి ఒక్కసారిగా అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో లారీలోని సన్న బియ్యం ప్యాకెట్లు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

## విలేజ్ సర్వేయర్ల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి.. విలేజ్ సర్వేయర్లు


ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పిస్తున్న వి.ఎస్ లు

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని విలేజ్ సర్వేయర్ల అసోసియేషన్ తరపున రాష్ట్రవ్యాప్తంగా డిమాండ్ నెరవేర్చాలని విలేజ్ సర్వేయర్లు బందుకు పిలుపునిచ్చారు వీరిసమస్యలపై పలుమార్లు రాష్ట్ర సంఘం పెద్దలకు గ్రామ సర్వేయర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అందుకు గాను 25.6.25 వరకు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నట్లు విలేజ్ సర్వేల సంఘం అసోసియేషన్ పిలుపునిచ్చింది సీనియార్టీ లిస్టులను వెంటనే బహిరంగపరచాలి, జీవో ఎంఎస్ నెంబర్ వన్ ప్రకారం మిగులు సిబ్బందిని భవిష్యత్తుపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు అర్హత కలిగిన వారికి పదోన్నతి ఇవ్వాలని పెండింగ్లో ఉన్న బిల్లులనువెంటనే మంజూరు చేయాలని పే స్కేల్లో తగిన మార్పులు చేయాలని విలేజ్ సర్వేల సంఘం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు అనంతరం ఎమ్మార్వో శ్రీనివాసులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ సర్వేయర్ కృష్ణుడు విలేజ్ సర్వేయర్లు రాంబాబు,సత్యం,జయచంద్ర, తదితర సర్వేయర్లు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యేని కలిసిన వైసిపి పార్టీ ఎస్టీ సెల్

## రాయలసీమ జోన్ విభాగ అధ్యక్షుడు నారాయణ నాయక్



**తుగ్గలి,మేజర్ న్యూస్:**తుగ్గలి మండలం జాప్లాతాండ గ్రామానికిచెందిన నారాయణ నాయక్‌ను వైఎస్ఆర్ పార్టీ ఎస్టీ సెల్ రాయలసీమ జోనల్ విభాగం అధ్యక్షులు, తుగ్గలి దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు లక్మా నాయక్ ను నియమించినందుకు పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేని సోమవారం కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ వైఎస్సార్సీపీని మరింత పటిష్టం చేసేందుకు కార్యకర్తలు, నాయకులతో సమష్టిగా కృషి చేయాలని, అలాగే కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నాగేష్ యాదవ్, జడ్పీటీసీ పులికొండ నాయక్ మరియు తుగ్గలి మండలం వైయస్సార్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ




**పాములపాడు ,మేజర్ న్యూస్ :** కర్నూలు గుంటూరుజాతీయరహదారిపై పాములపాడు మండల కేంద్రంలో ఎస్.ఐ.సురేష్ బాబు సోమవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ కారు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించి తీసుకోవాలని ట్రాఫిక్ నియమాలుతప్పనిసరిగాపాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 11 మంది వాహనదారులకు 2185 రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**– ప్రైవేట్ విద్యాసంస్థలపై అధికారుల వత్తాసు– మౌళిక సదుపాయాలు కల్పించాలి**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :**

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ ఆరోపించారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు తగ్గించి సౌకర్యాలు కల్పించాలంటూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలో పుస్తకాలను విక్రయిస్తూ, సొమ్ము చేసుకుంటున్న యజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. కొన్ని పాఠశాలలకు ఇప్పటికే సొంత భవనాలు లేక క్రీడామైదానాలు లేకపోయిన ప్రభుత్వ అనుమతులు అధికారులు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని అధికారులను హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ రమాదేవికి వారు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ మండల నాయకులు అరుణ ఆచారి, బాష, వీరేష్, మోహన్, చిన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ సర్వేయర్ల సమస్యలను పరిష్కరించండి


తహశీల్దారు కు వినతిపత్రం అందజేస్తున్న సచివాలయ సర్వేయర్లు

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండలాల్లో పనిచేస్తున్న గ్రామ సర్వేయర్లుఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గ్రామ సర్వేయర్లసంఘంరాష్ట్ర సహాయకార్యదర్శి మహబూబ్‌భాష,మండల అధ్యక్షుడు మధుసుదన్‌రావులు తెలిపారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ ఐదు సంవత్స రాలు సర్వీస్ పూర్తయిన ఎటువంటి ప్రయోజనాలు చేకూరలేదన్నారు. రేషన్లైజేషన్ బదిలీ ప్రక్రియ విధానంలో మాకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా రెవెన్యూ విలేజ్ విస్తీర్ణం మేరకు రేషనలైజేషన్ చేయాలన్నారు. ఉద్యోగుల సమ్మతి మేరకే వివిధ శాఖలకు వివిధ స్థానాలకు బదిలీ చేయాలన్నారు. పదోన్నతి ఇచ్చి రేషనల్లైజేషన్ పూర్తి చేసి బదిలీ చేయాలన్నారు. అలాగే అంతర్ జిల్లా బదిలి చేస్తూ గ్రామ స్థాయి ఉద్యోగులమైన తమకు సొంత మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలన్నారు. రీ సర్వే చేసిన గ్రామాలకు సంబంధించిన టీఎ,డిఎ బిల్లులను, జిటి జివి బిల్లులను కూడా వెంటనే అందజేయాలన్నారు. మా సమస్యలు పరిష్కరించేంత వరకు పెన్‌డౌన్ చేసి నిరసన కార్యక్రమం శారద, చేబడుతామన్నారు. అనంతరం తహసీల్దారు విజయ్‌కుమార్, ఎంపీడీవో రాజేంద రాజేంద్రప్రసాద్ డిప్యూటీ ఎంపీడీఓ తాహీర్ హుసేన్‌లకు వినతిపత్రాన్నిఅందజేశారు. గ్రామసర్వేయర్లు శ్యామల, రసూల్‌గౌస్,శారద,ప్రకాష్ పావని తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ స్కూల్ నందు విద్యార్థి నాయకుల ఆందోళన

**పరిశీలించి నోటీసులు జారీ చేసిన యంఇఒ**





**దేవనకొండ మేజర్ న్యూస్ :** సోమవారం సూర్య పత్రిక నందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న గ్లోబల్ జీనియస్ పాఠశాలపై విద్యా దోపిడీ అనే కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. దీంతో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థి నాయకులు గ్లోబల్ జీనియస్ పాఠశాలకు చేరుకొని అక్కడ పరిస్థితులను చూపుతూ ఏర్పాటు చేసిన పాఠశాల బోర్డును తొలగించి ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న యంఇఒ తిమ్మారెడ్డి పాఠశాలకు చేరుకొని విద్యార్థి నాయకులతో చర్చించారు. అనంతరం అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ పాఠశాలకు నోటీసులు అతికించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని విద్యార్థుల తల్లిదండ్రులు అనుమతులు ఉన్నటువంటి పాఠశాలల్లోనే చేర్పించాలని అనుమతులు లేని పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పిస్తే ఇబ్బందులు ఎదుర్కొంటారని సూచించారు. అనంతరం ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ మాట్లాడుతూ అనుమతులు లేకుండానే పాఠశాల యాజమాన్యం వారు వారికున్న రాజకీయ,ధన ప్రోద్బలంతో అడ్మిషన్లు చేసుకుంటే విద్యార్థుల ఆవేశాన్ని చూస్తారని మండి పడ్డారు. పెట్రోల్ బంకు పక్కనే పాఠశాలకు ప్రభుత్వం అనుమతులు ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు. ఒక వేల అధికారులు నాయకుల ప్రోద్బలంతో అనుమతులు ఇస్తే విద్యార్థులతో కలిసి ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మధు,రవి,జగన్, మాబు,విష్ణు, భాస్కర్,మను,అఖిల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం


సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** శ్రీశైలం నియోజకవర్గంలోని వెలుగోడు పట్టణంలో సూపర్ సిక్స్‌లో భాగంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మహిళల కుట్టు మిషన్ శిక్షణ కేంద్రానికి చెందిన మహిళలు పాలాభిషేకం చేశారు. సోమవారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు వెలుగోడు సచివాలయం -2 ఎదుట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్ ఆధ్వర్యంలో మహిళలు సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఎన్నికల్లో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ అమలు చేస్తున్న సీఎంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అమీర్ హంజా, పాల శంకర్‌రెడ్డి, అబ్దుల్లాపురం రఘు స్వామిరెడ్డి, మైనార్టీ నాయకులు కలిలుల్లా ఖాన్, సయ్యద్, హిదాయత్, డాక్టర్ జాకీర్ హుసేన్, నాయకులు, కార్యకర్తలు, మహిళా కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతన్నలకు మార్చి వరకు నీళ్లు ఇచ్చేవిధంగా తీర్మానం చేయాలి

**-రబీ పంటలకు సాగునీరు ఇవ్వకపోతే రైతాంగం నష్టపోతుంది**

**-రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి**

**పెద్దకడబూరు, మేజర్ న్యూస్:** ఖరీఫ్, రబీ సీజన్లకు తుంగభద్ర దిగువ కాలువ కింద రైతాంగానికి మార్చి నెలాఖరు వరకు సాగు నీళ్లు అందేవిధంగా తీర్మానం చేయాలని రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ 4 చైర్మన్ నరవ రమాకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదోని పట్టణంలో సోమవారం ఏపీ జలవనరుల శాఖ ఆధ్వర్యంలో 'తుంగభద్ర దిగువ కాలువ ఖరీఫ్ – 2025 నీటి విడుదల' అనే అంశంపై పీసీ మరియు డీసీ సభ్యుల సమావేశంలో రమాకాంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. గత వైసీపీ హయాంలో ఇష్టానుసారంగా నాన్ ఆయకట్టు కొనసాగిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఆయకట్టు రైతుకు నీరు సక్రమంగా అందించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు. గేట్లు మరమ్మతులు పేరు చెప్పి జనవరి వరకు మాత్రమే నీళ్లు ఇస్తామని అధికారులు చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. రబీ పంటలకు సాగునీరు ఇవ్వకపోతే మన ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. రబీ పంటకు నీళ్లు ఇస్తారా? లేదా? ముందుగానే రైతులకు అధికారులు తెలియజేస్తే.. వారు కూడా ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. తుంగభద్ర డ్యాంలో మనకు వచ్చే నీటి వాటాను ఏమాత్రం కోల్పోకూడదని రమాకాంత్ రెడ్డి వెల్లడించారు. ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన రెండు పంటల నీటి వాటా కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. అంతేకాకుండా దిగువ ఆయకట్టుకు నీటి సరఫరా సక్రమంగా జరిగేలా పనిచేయాలని ఆయన అధికారులను కోరారు. అందుకు లస్కర్లు, సిబ్బంది పనితీరు కూడా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఖరీఫ్ సీజన్ నీటి విడుదలపై మాట్లాడుతున్న నరవ రమాకాంత్ రెడ్డి.

సూర్య www.suryaa.com



# శ్రీశైలంలో లోక కల్యాణార్థం పంచమఠాలలో ప్రత్యేక పూజలు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** లోక కల్యాణార్థం శ్రీశైలంలోని పంచమఠాలలో సోమవారం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు నిర్వహించారు.ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం,రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించారు.ఈ సందర్భంగా ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ..ఇక మీదట లోక కల్యాణార్థం ప్రతీ సోమవారం కూడా ఉదయం వేళలో పంచమఠాలలోని దేవతా మూర్తులకు విశేషంగా అభిషేకాది అర్చనలను జరిపించడం జరుగుతుందన్నారు.క్షేత్రాన్ని సందర్శించే భక్తులు పంచమఠాలను కూడా దర్శించే విధంగా భక్తులలో అవగాహన కల్పించేందుకు ఆయా చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. సాహిత్యములోనూ,చరిత్ర పరంగానూ ఈ పంచమఠాలు ఎంతో ప్రసిద్ధిని పొందాయన్నారు. ముఖ్యంగా ఈ మఠాలు ధ్యానానికి,జపపారాయణలకు అనువైన స్థలాలుగా పేర్కొనబడ్డాయన్నారు. అదే విధంగా ఈ మఠాలు విద్యాలయాలను,ప్రసూతి కేంద్రాలను నెలకొల్పి,వాటిని నిర్వహిస్తూ,సామాజిక సేవాపరంగా కూడా తమవంతు బాధ్యతను నిర్వర్తిం చాయి.ఆలయ నిర్వహణలో కూడా ఈ మఠాలు తమవంతు బాధ్యతను పోషించాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో స్వామివార్ల ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి,ఆలయ విభాగం సహాయ కార్యనిర్వహణాధికారి ఎం.హరిదాసు,స్వామివార్ల ఆలయ పర్యవేక్షకులు కె.శివప్రసాద్, ఆలయ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ణాటక ముఖ్యమంత్రికి ఘన స్వాగతం..వీడ్కోలు..







కర్ణాటక సిఎంకు స్వాగతం పలుకుతున్న ఎయిర్‌పోర్టు డైరెక్టర్ విద్యాసాగర్, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఇంచార్జ్ కలెక్టర్ నవ్య

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయానికి వచ్చిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఓర్వకల్లు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. సోమవారం ఉదయం 11.30గంటలకు రాయచూరుకు వెళ్లేందుకు ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. కర్నూలు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ బి నవ్య, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, డిఎస్పీ బాబు ప్రసాద్, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ విద్యాసాగర్, మండల తహశీల్దార్ విద్యాసాగర్‌లు కర్ణాటక సిఎంకు పుష్పగుచ్ఛాలు అందచేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన అక్కడ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో రాయచూరు బయలుదేరి వెళ్లారు. అక్కడ పర్యటన ముగించుకుని 4.30గంటలకు విమానాశ్రయం చేరుకుని అక్కడి నుంచి బయలుదేరి వెళ్లారు. కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబునాయుడు, ఎస్ఐ సునీల్ కుమార్‌లు బందోబస్తు నిర్వహించారు.

## ప్రజా ఫిర్యాదులకు న్యాయం చేస్తాం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని పోలీసులు అధికారులు అన్నారు. సోమవారం నగరంలోని కొత్తపేటలో టుటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 88 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఫారెస్ట్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.30లక్షలు తీసుకుని నా భర్త అమర్‌నాథ్‌ను ఇద్దరు వ్యక్తులు తీసుకెళ్లారని వారు వెళ్లి 15రోజులైందని నా భర్త తిరిగి రాలేదని ఆచూకీ తెలిపి న్యాయం చేయాలని ఎమ్మిగనూరుకు చెందిన లాస్య ఫిర్యాదు చేశారు. నా కోడలు వసంత ఆస్తి కోసం కేసులు పెట్టి వేధిస్తుందని నాకు న్యాయం చేయాలని కర్నూలు బుధవారపేటకు చెందిన సుంకులమ్మ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు శివశంకర్, చిరంజీవి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి నింపిన ఒలంపిక్ పరుగు

- నగర ప్రధాన కూడలిలో ప్రారంభమైన ఒలంపిక్ పరుగు
- ఒలంపిక్ పరుగులో పాల్గొన్న 2500 మందికిపైగా క్రీడాకారులు
- విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మాజీ మంత్రి కెఈ ప్రభాకర్, డిఈఓ శామ్యూల్‌పాల్





మాట్లాడుతున్న మాజీ మంత్రి కెఈ ప్రభాకర్



ఒలంపిక్ జ్యోతితో డిఈఓ శామ్యూల్‌పాల్, క్రీడా సంఘాల ప్రతినిధులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఒలంపిక్స్ ఇచ్చిన స్ఫూర్తితో భావితరాలకు క్రీడల పట్ల చైతన్యం తెచ్చేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని కర్నూలు ఒలంపిక్ సంఘం చైర్మన్, మాజీ మంత్రి కెఈ ప్రభాకర్ అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం ఆద్వర్యంలో అట్టహాసంగా ఒలంపిక్ రన్ వేడుకలను నిర్వహించారు. ముందుగా పాత నగరంలోని ఓల్డ్ టౌన్ నందు జిల్లా ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి ఆద్వర్యంలో పరుగును ప్రారంభించారు. రెండవ కేంద్రమైన కర్నూలు ఔట్‌డోర్ స్టేడియం నందు మాజీ మంత్రి కెఈ ప్రభాకర్, జిల్లా ఒలంపిక్ సంఘం సిఈఓ విజయ్ కుమార్, నిర్వహణ కార్యదర్శి పి సునీల్ కుమార్, జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్రారెడ్డి ఆద్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు. మూడవ కూడలి అయిన ఏపిఎస్పీ రెండవ బెటాలియన్ డిఎస్‌పి మహబూబ్ బాష పరుగును ప్రారంభించారు. నాల్గవ ప్రాంతమైన బిర్లా గేట్ వద్ద ఉన్న ఖానా ఖజానా వద్ద జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, పిఈటిల సంఘం జిల్లా అధ్యక్షుడు జోసఫ్ లక్ష్మయ్య, క్లస్టర్ యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డిలు పరుగును ప్రారంభించారు. ఐదవ కూడలి అయిన చెన్నమ్మ సర్కిల్ వద్ద క్రీడా సంఘాల ప్రతినిధులు, వేటరన్ సంఘం కార్యదర్శి రవికుమార్, ఈశ్వర్ నాయుడుల ఆద్వర్యంలో పరుగును ప్రారంభించారు. అన్ని ప్రాంతాల్లో ప్రారంభమైన పరుగు రాజ్‌విహార్‌కు చేరుకొని అక్కడ సమూహంగా ఏర్పడి క్రీడాజ్యోతులతో అతిథులు కర్నూలు ఔట్‌డోర్ స్టేడియం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి కెఈ ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో క్రీడా చైతన్యం నింపేందుకు గత 15సం॥లకుపైగా నగరంలో రాజకీయాలకు అతీతంగా ఒలంపిక్ పరుగును నిర్వహిస్తున్నామన్నారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రతిఒక్కరు పరుగులో పాల్గొని విజయవంతం చేయడం ఆనందదాయకమన్నారు. రాష్ట్ర స్థాయిలో క్రీడల నిర్వహణకు కర్నూలు పెట్టింది పేరు అని, ఒలంపిక్ పరుగు నిర్వహణలో కూడా రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలుస్తుందని అన్నారు. అనంతరం జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ క్రీడాకారులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని తాము ఎంచుకున్న క్రీడల్లో రాణించాలని ఆకాం క్షించారు. ప్రపంచంలో ఎక్కడ చూసినా క్రీడాకా రుడికి ఇచ్చిన గుర్తింపు, ప్రోత్సాహం ఇతరులకి లభించదని అన్నారు. మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ శమంతకమణి మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడా సాధనకు కేటాయిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల్లో పాల్గొని వాటి ద్వారా వచ్చే ప్రశంసాపత్రాలతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను సాధించవచ్చునన్నారు. అనంతరం అంతర్ పాఠశాలల పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులను అందచేశారు. పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శన చూపరు లను కనువిందు చేసి విశేషంగా ఆకట్టుకున్నాయి. ఐదు ప్రాంతాల నుంచి సుమారు 2500మందికిపైగా క్రీడాకారులు పరుగులో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షు డు దీప్తి, కన్వీనర్ యాని ప్రతాప్, కర్నూలు బార్ కౌన్సిల్ అధ్యక్షులు హరినాథ్ చౌదరి, జిల్లా బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు గంగాధర్‌గౌడ్, జిల్లా సంఘం స్కేటింగ్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, ఉషా శ్రీనివాసు లు, పిఈటీలు సత్య, లోకేష్, శ్యామ్, అరిఫ్, జిల్లా తైక్వాండో సంఘం సభ్యులు వీరేష్ బాబు, శివ, విజయ డైరీ మేనేజర్, అవోపా సంస్థ సభ్యులు, సాయి స్పోర్ట్స్ సెంటర్ క్రీడాకారులు, పలువురు పిఈటీలు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, క్రీడాభి మానులు పాల్గొని ఒలంపిక్ పరుగును విజయవంతం చేశారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఎస్ఆర్ఎంఓ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ



సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లుకు బొకేను అందచేస్తున్న వైద్యులు

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నూతనంగా డాక్టర్ బివి సతీష్ కుమార్ సిఎస్ ఆర్ఎంఓగా, డాక్టర్ వి పద్మజ డిప్యూటీ సిఎస్ ఆర్ఎంఓగా సోమవారం బాధ్యతలు చేపట్టినట్లు సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సిఎస్ఆర్ఎంఓ సతీష్ కుమార్ గుంటూరు జిజిహెచ్ నుంచి కర్నూలుకు బదిలీ అయినట్లు తెలిపారు. అలాగే డాక్టర్ వి పద్మజ అనంతపురం జిజిహెచ్ నుంచి కర్నూలులో డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓగా బాధ్యతలు చేపట్టారన్నారు. అంతకుముందు నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైద్యులు సూపరింటెండెంట్‌కు బొకేలు అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబంధించిన పలు విషయాలపై చర్చించినట్లు తెలిపారు.

## ముస్లిం మైనార్టీలకు కూటమి ప్రభుత్వంలోనే ప్రాధాన్యత

- బనగానపల్లె మొహర్రం పండుగకు రూ.10 లక్షల నిధుల కేటాయింపు



మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఫైల్‌ఫోటో

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగా నపల్లె పట్టణంలో ముస్లీం మైనార్టీ సోదరుల పవిత్ర పండుగ మొహర్రం నిర్వహించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు ఆధ్వ ర్యంలో కూటమి ప్రభుత్వం రూ.10లక్షల రూపాయలు కేటాయించ డంపట్ల రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇస్లాం సాంప్రదాయం ప్రకారం ముస్లీంల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా బనగా నపల్లె పట్టణంలోని ఆస్థానంలో ఎంతో భక్తిశ్రద్ధలతో మొహర్రం నిర్వహించేందుకు వీలు గా నిధులు కేటాయిం చడం జరిగిందన్నారు. స్థానికంగా తమ అభ్యర్థన మేరకు జిల్లా మైనార్టీ శాఖా నుంచి రూ.10లక్షలు కేటాయించేందుకు వీలు కల్పించినందుకు స్థానిక ముస్లీం మైనార్టీ సోదరుల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముస్లీం మైనార్టీ శాఖా మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్‌కు మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.